# బాలల సమాచారం

ఏప్రియల్ - జూన్ - 2023 సంచిక - 32




## నేటి బాలలు నేటి పౌరులు !


STATE CON
CHILD LA
REH
ation with : LABOUR DEPARTMENT O
: BACHPAN BACHAO ANDOL


STATE CONSULTATION MEETING ON
CHILD LABOUR ABOLITION
REHABILITATION
Date : 24-05-2023
LABOUR DEPARTMENT OF ANDHRA PRADESH and CRIME INVESTIG
PAN BACHAO ANDOLAN - BBA and CHILD RIGHTS ADVOCACY FO


STATE CONSULTATION MEETING ON
CHILD LABOUR ABOLITION &
REHABILITATION
Date : 24-05-2023
In collaboration with : LABOUR DEPARTMENT OF ANDHRA PRADESH and CRIME INVESTIGA
Organised by : BACHPAN BACHAO ANDOLAN - BBA and CHILD RIGHTS ADVOCAC











# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసంపై రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం




బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసం చేయడానికి జూన్ నెలలో యాక్షన్ మంత్ గా ప్రకటించారు. ఇందు నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే కర్యాచరణ ప్రణాళిక కోసం ఈ రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం 24 మే 2023న హోటల్ స్వర్ణ ప్యాలెస్, విజయవాడ నందు ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ క్రైమ్ ఇన్వేస్టిగేషన్ డిపార్ట్మెంట్, బచ్‌పన్ బచావో ఆందోళన్, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలలకు సంబంధించిన ప్రభుత్వ శాఖలు అన్ని, బాలల హక్కుల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంధ సేవాసంస్థలు సమన్వయంతో ముందుకు వచ్చి బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని కార్మిక శాఖ కమీషనర్ యం.వి. శేఖగిరి బాబు ఉద్ఘాటించారు. ఈ యాక్షన్ మంత్ మొదలయ్యేలోపు ప్రతి జిల్లా డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశాలను జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించి నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు. బాల కార్మికుల విముక్తి, పునరావాస ఘణాంకాలను అప్‌లోడ్ చేసేందుకు బచ్‌పన్ బచావో ఆందోళన్‌ను ఒక ప్రత్యేకమైన మొబైల్ యాప్‌ను తయారు చేయమని కోరారు. ఈ యాక్షన్ మంత్ మొత్తం చేసిన విముక్తి, పునరావాసంపై పర్‌ఫార్మెన్ రిపోర్ట్ ఇవ్వవలసిందిగా డిప్యూటి కమీషనర్స్ ఆఫ్ లేబర్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈరోజు కార్యక్రమంలో పాల్గొంటున్న సభ్యులందరికి మంచి నిర్దిష్ట ప్రణాళిక తయారు చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలను సందర్శిస్తున్నామని, చట్టాలు అమలు చేసే విధానాల్లో చాలా లోపాలు, అంతరాలు కనపడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్‌పర్సన్ డా॥ కేసలి అప్పారావు తెలిపారు. బాల కార్మికులను మంచి ప్రణాళికతో విముక్తి చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెడుతున్నారని కాని వ్యక్తిగత ప్రణాళిక చేయకుండా తల్లిదండ్రులకు అప్పచెప్పటం వలన మరల అదే బాలురు బాల కార్మిక వ్యవస్థలోకి వచ్చేస్తున్నారని వ్యక్తపరిచారు. ఈ యాక్షన్ మంత్‌లో విద్యాశాఖ నుంచి కూడా సిబ్బందిని జిల్లా బృందంల్లోకి తీసుకోవాలని తెలిపారు. బాలురు బడి బయటకి రాగానే మనం గుర్తించ గలిగి బడిలో మళ్ళీ చేర్పిస్తే బాల కార్మికులే ఉండరని అభిప్రాయపడ్డారు. గ్రామ లేదా వార్డు సచివాలయాలతో ఈ సమస్యను అనుసంధానం చేస్తే మేరుగైన ఫలితాలు చూడగలుగుతామని చెప్పారు. విముక్తి చేసిన ప్రతి బాలురును ఈ యాక్షన్ మంత్‌లో జిల్లా బృందాలు సంబంధిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెట్టాలని పిలుపునిచ్చారు.

మన లక్ష్యం కేవలం బాలురును కాపాడటమే కాదు వారి బాల్యాన్ని కాపాడగలగాలని సీఐడీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కె.జి.వి. సరిత అన్నారు. బాల్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఆపరేషన్ స్వేచ్ఛ మొదటి ఫేజ్‌లో ఇబ్బందికర పరిస్థితుల

నుంచి 280మంది బాలలను విముక్తి చేశారని తెలియజేశారు. ఒక్కొక్కరిగా ఆయా శాఖలు పనిచేస్తే ఫలితాలు చాలా తక్కువగా ఉంటాయని సమీష్టిగా పనిచేస్తేనే బాల్యాన్ని కాపాడగలుగుతామని తెలిపారు. ఈ యాక్షన్ మంత్ ప్లాన్‌లో ఏలాంటి లోపాలు లేకుండా ప్రణాళిక చేసుకోవాలని కోరారు. ఘణంకాలు నివేదిక చేసేటప్పుడు డూప్లికేట్ అవ్వకుండా చూడాలని తెలిపారు. ప్రతి జిల్లా టీమ్‌లో ఒక పోలీస్ ఆఫీసర్‌ను దిశ నుంచి లేదా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి గాని ఉంటారని చెప్పారు. ఈ సమీక్షలో పాల్గొన్న ప్రతి సభ్యుడు జిల్లా ఆఫీసర్లకు ఏ జరిగింది, యాక్షన్ మంత్ ప్రణాళిక ఏమిటి అన్న విషయాలపై వివరించాలని తెలియజేశారు.




సరైన విధాన ప్రణాళికతో బాల కార్మికులను గుర్తించాలి, విముక్తి చేయాలి, పునరావాసం అందించాలని జువెనైల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ బి.డి.వి. ప్రసాద్ మూర్తి తెలిపారు. యజమానులు ఎవరైతే మరల నేరాలు చేస్తున్నారో వారిని డీల్ చేయడానికి వేరే ప్రణాళిక వేయాలని చెప్పారు. ఒక్కొక్క డిపార్ట్‌మెంట్ ఘణంకాలు వేరేగా ఇవ్వకుండా ఒక కామన్ ఫార్మెట్ తయారు చేస్తే సరైన ఘణంకాలు నమోదు అవుతాయని అభిప్రాయపడ్డారు. పాఠశాలను ఇంకా తెరవలేదు కాబట్టి బడిలో వున్న బాలలు కూడా ఈ సెలవుల్లో పనిలో వుండే అవకాశం ఉంది కాబట్టి వారిని సున్నితత్వంతో డీల్ చేయాలని కోరారు.




మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ, పునరావాస చర్యలు మెరుగుగా ఉన్నట్లైతే బాల కార్మికులు మరలా మరలా పనిలో కనబడరు. ఒక ప్రక్క డ్రాపౌట్స్‌ను నివారిస్తూ మరొక ప్రక్క వృత్తి నైపుణ్య విద్య, ఒకేషనల్ విద్యలను ప్రోత్సహించాలని అభిప్రాయ పడ్డారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఇప్పుడు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ క్రిందకు వచ్చిందని, ఎక్కువ కేసులను డీల్ చేయవచ్చని తెలిపారు. బాలకార్మికులు కూడా ఆదరణ, రక్షణ కావాలసిన బాలలు కాబట్టి మిషన్ వాత్సల్య పథకం క్రింద వున్న స్పాన్సర్‌షిప్‌కి కూడా అర్హులే అని తెలిపారు. ఈ యాక్షన్ మంత్‌లో కార్యక్రమాల క్యాలెండర్‌ను తయారు చేశారని బాలకార్మికులతో పాటు వీధులలో నివసిస్తున్న బాలలను కూడా గుర్తించి వారిని విముక్తి చేస్తారని తెలియజేశారు. ఈ ఆదరణ రక్షణ కావాలసిన బాలలు వివరణాలను బాల్ స్వరాజ్ పోర్టల్‌లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ వారు అప్‌లోడ్ చేస్తారని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశానికి క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి, బిబిఎ రాష్ట్ర కో-ఆర్డినేటర్ తిరుపతిరావు సంధానకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా శాఖలు నుండి 128 మంది ఆఫీసర్స్ పాల్గొనడం జరిగినది.

# జూన్ 12-ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం ఏలూరు

ఏలూరు జిల్లా ఏలూరు మండలం, పెదవేగి మండలం, దెందులూరు, పెదపాడు మండలల్లోని 15 బాలల స్నేహ గ్రామాలలోని ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం ! బాల కార్మిక రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం! అనే నినాదంతో చాటపర్రు గ్రామంలో సర్పంచ్ జి. రఘు అధ్యక్షతన బాలల సంబంధిత కమిటీ సభ్యులు, వార్డు మెంబర్స్, డ్వాక్రా సి.ఎ. యన్. రాజి మరియు బాలల పంచాయితీ సభ్యులు యస్. రాజేష్, జి. కావ్య, యస్. అశోక్ గ్రామంలో తిరుగుతూ ర్యాలీ చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బాలలందరూ బడికి వెళ్ళేలా చూడాలి, అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన లంకపేట వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ జి. కుమార్ మాట్లాడుతూ అర్బన్ వార్డు నందు పాఠశాల మధ్యలో మానివేసిన బాలబాలికలు ఉంటారు. కావున వారిని వెంటనే గుర్తించి పాఠశాలలో తిరిగి జాయిన్ చెయ్యాలి తల్లితండ్రులే కీలక పాత్ర పోషించాలని వివరించారు. తంగెళ్ళమూడి, మోతేవారితోట సచివాలయం సిబ్బంది, బాలల సంబంధిత కమిటీ సభ్యులు, బాలల పంచాయతి సభ్యులు, అంగన్‌వాడి సిబ్బంది, ఆశా వర్కర్స్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.




పాతముప్పర్రు గ్రామంలో గ్రామ వార్డు మెంబర్ జి. గంగాధరరావు మాట్లాడుతూ గ్రామంలో ఎవరయినా పనికి వెళ్ళే బాలలు ఎవరయినా ఉంటే వెంటనే గుర్తించి పాఠశాలలో చేర్పించే విధంగా ఏర్పాట్లు చెయ్యాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాతముప్పర్రు గ్రామ అంగన్‌వాడి టీచర్ కె. దుర్గమ్మ, కె. ప్రియ హాసిని గ్రామ వార్డు మెంబర్ పాల్గొన్నారు.

వంగూరు గ్రామ సర్పంచ్ సిహెచ్. రూతు మాట్లాడుతూ ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ చేయడం ద్వారా తల్లితండ్రులు, గ్రామస్తులు, బాల బాలికలు బాలలకు గల వున్న చట్టాలపై అవగాహన పొంది గ్రామంలో బడి బయట వున్న బాలలను బడిలో చేర్పించే విధంగా ప్రోత్సహించాలని వివరించారు. వంగూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన ర్యాలీకి సిహెచ్. ప్రసాద్, వార్డు మెంబర్ బి. లావణ్య అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.




అమ్మపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీ కార్యక్రమానికి టి. సుజాత స్కూల్ హెచ్.ఎమ్ మాట్లాడుతూ బాలలు చదువుకుంటేనే అభివృద్ధి చెందుతారు అని చదువుతోనే కుటుంబ అభివృద్ధి, సమాజ అభివృద్ధి తద్వారా దేశ అభివృద్ధి జరుగుతుందని వివరించారు. కావున తల్లితండ్రులు గ్రహించి తమ పిల్లలను చదువుకునే దిశగా ప్రోత్సహించి  ఉన్నత చదువులను అభ్యసించడానికి కృషి చేయాలన్నారు. అమ్మపాలెంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలి కార్యక్రమంలో అమ్మపాలెం గ్రామ సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శి బి. కావ్య, అంన్‌వాడి టీచర్ ఎమ్. రంగమ్మ పాల్గొన్నారు.

కొప్పాక గ్రామంలో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేఖ దినోత్సవం అవగాహన ర్యాలీ కార్యక్రమానికి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జి. రాజేష్‌బాబు (వెల్ఫేర్ అసిస్టెంట్) మాట్లాడుతూ 14 సం॥లలోపు బాల బాలికలను పనిలో పెట్టడం నేరం అని వారితో పని చేయించడం నేరం అని ఇది గ్రహించుకుని తల్లితండ్రులు పిల్లలను పనిలో పెట్టకుండా చదివించాలని అంతేకాకుండా చిన్న వయసులో పని చేయించడం వలన వారి శారీరక మానసిక ఎదుగుదలకు అవరోధం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం. మౌనిక రాజ్ పంచాయితి డిజిటల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

చొదిమెళ్ళ వార్డులో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలి కార్యక్రమానికి బి.వి. సౌజన్య వి.హెచ్.ఎ.యస్ అమ్ములు, మహిళా పోలీస్, ఎ. రాంబాబు వెల్ఫేర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

వేగవరం గ్రామంలో అంగన్‌వాడి టీచర్ నయోమి, గ్రామ వార్డు మెంబర్ సువ్య. ఏసు అధ్యక్షతన ప్రపంచ బాల కార్మిక దినోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది. గ్రామంలో వీధి వీధికి ర్యాలీగా తిరుగుతూ బాల కార్మికులు లేని గ్రామంగా తీర్చిదిద్దుతూ బాల కార్మిక రహిత గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిది అనే నినాదంతో ర్యాలీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సువ్య. ఏసు వార్డు మెంబర్ మాట్లాడుతూ 14 సం॥లలోపు బాల బాలికలు ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండాలని మాట్లాడారు.

జాలిపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న కె. లోహిదాసు గ్రామ పెద్ద మాట్లాడుతూ గ్రామంలో బాలలందరు చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలి తల్లితండ్రులు చట్టాలపై అవగాహన పొందాలి అని సూచించారు.

# బాలల సంబంధిత కమిటీ త్రైమాసిక కార్యక్రమం - కృష్ణాజిల్లా



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో గల 7 బాలల స్నేహ గ్రామాలైన అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం, రాజవరం, కనసానపల్లి, పోతవరప్పాడు, సింహాద్రి అప్పారావు పేట, వడ్లమాను గ్రామాలలో చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల సంబంధిత కమిటీ త్రైమాసిక కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. అదే విధంగా కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గోపవరపు గూడెం, కొండపావులూరు, పురుషోత్తపట్నం, ముస్తాబాద్, సావరగూడెం, సూరంపల్లి, మాదలవారి గూడెం గ్రామాలలో విజయవాడ వైయస్ఆర్ కాలనీ అర్బన్ వార్డు నందు క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల సంబంధిత కమిటీ త్రైమాసిక కార్యక్రమాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వడ్లమాను గ్రామంలో సెక్రటరీ వెంకన్నబాబు మాట్లాడుతూ గ్రామంలో బాలబాలికలు సమాన హక్కును కలిగి ఉంటారని బాలికలు చదువుకునేలా ప్రతిఒక్కరూ సహకరించాలని ఈ కార్యక్రమంలో బాలల సమస్యల గురించి వాటి పరిష్కారాల గురించి చర్చించుకోవడం జరిగింది. అందులో గ్రామంలో తల్లిదండ్రులు లేని పాప యం. నాగమణి వయస్సు 13 సంాలు ఆ పాప వారి అమ్మమ్మ దగ్గర ఉంటుంది. ఆ పాప ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. వారి అమ్మమ్మ పట్టించుకోవడం లేదు ఈ సమస్యను గురించి గ్రామ మహిళ కార్యదర్శి రేవతి సహాయంతో ఆ పాపకు రక్షణ కల్పించాలని ఈ యొక్క కార్యక్రమంలో చర్చించి తీర్మానించుకోవడం జరిగింది.



పోతవరప్పాడు గ్రామంలో బాలల సంబంధిత కమిటీ సమావేశానికి ఉప సర్పంచ్ కె. సారమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కె. వనరాణి బాలల సమస్యల గురించి చర్చించగా గ్రామంలో యల్. మోషే, యన్.




కన్యాకుమారి అనే వారికి బాలుడు ఉన్నాడని ఆ బాబుకు అంగ వైకల్యంతో బాధపడు తున్నాడని అతనికి ఫించన్ వచ్చేలా చేయాలని ఈ యొక్క కార్యక్రమంలో తీర్మానించు కోవడం జరిగింది.

కనసాన వల్లి గ్రామంలో బాలల సంబంధిత కమిటీ సమావేశంలో మహిళా కార్యదర్శి వై. రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో జి. బాల దుర్గాభవాని అనే పాప చదువుకోవడం లేదని ఇంటి వద్దనే ఉంటుందని ఆ పాప చదువుకోలేక పోవడానికి కారణాలు తెలుసుకొని ఆ పాప చదువుకునేలా చేయాలని తీర్మానించుకున్నారు.

నెక్కలం గొల్లగూడెం గ్రామంలో బాలల సంబంధిత కమిటీ సమావేశంలో గ్రామంలో వార్డు నెంబరు యన్. సుందరరావు మాట్లాడుతూ గ్రామంలో జి. బాను చరణ్ అనే బాలుడు అంగవైకల్యం కారణంగా చదువుకోవడం లేదని అతనికి ఫించన్ రావడం లేదని తెలియజేయడం జరిగింది. ఫించన్ రాకపోవడానికి గల కారణాలు తెలుసుకొని వాలంటీర్‌కి తెలియజేసి సర్పంచ్ సహాయంతో అతనికి ఫించన్ వచ్చేలా చెయ్యాలని తీర్మానించు కోవడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో డి. స్రవంతి అనే పాప చదువుకోవడం లేదని అందుకు గల కారణాలు తెలుసుకొని చదువుకునేలా చెయ్యాలని ఈ యొక్క సమావేశంలో చర్చించుకున్నారు.



ఈ కార్యక్రమంలో బాలల స్నేహ గ్రామాల సర్పంచ్‌లు, మహిళా కార్యదర్శులు, పంచాయితీ సెక్రటరీలు, ఆశా వర్కర్‌లు, బాలల పంచాయితీ బాలలు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, క్రాఫ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం - కృష్ణాజిల్లా




కృష్ణాజిల్లా, గన్నవరం మండలంలోని 7 బాలల స్నేహ గ్రామాలైన గోపవరపు గూడెం, నూరంపల్లి, మాదలవారి గూడెం, నవారగూడెం, పురుషోత్తంపట్నం, వైయస్సార్ కాలనీ, కొండపావులూరు, ముస్తాబాద గ్రామాలలో ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం, నెక్కలంగొల్లగూడెం, అడవినెక్కలం, వడ్లమాను, కనసానపల్లి, రాజవరం, సింహాద్రిఅప్పారావు పేట, పోతవరప్పాడు, విజయవాడ వైయస్సార్ కాలనీ అర్బన్ ఏరియాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దిన్సోతవం కార్యక్రమాన్ని గ్రామాలలో ర్యాలీ చేస్తూ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాదలవారి గూడెం గ్రామ సర్పంచ్ బుద్దాల లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ గ్రామాలలో బాల కార్మికులు ఉండటం వలన ఆ యొక్క గ్రామ అక్షరాస్యత తగ్గుదల అవుతుంది దాని వలన బాలలు వారి ఎదుగుదలకు బాల కార్మిక వ్యవస్థ అనేది పెను ప్రమాదంగా మారుతుందని చిన్న వయస్సులోనే వారు తమ అభివృద్ధిని కోల్పోతారని మన గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా రుపుదిద్దుకోవాలంటే బాల కార్మిక వ్యవస్థ రహిత గ్రామంగా మనం నిర్మించుకోవాలని తెలిపారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్తాబాద్ గ్రామ ఎంపీటీసీ ఎస్కే మున్ని మాట్లాడుతూ బాలలు చదువుకోవడం వలన బావితరాలకు వెలుగుగా ఉంటారని నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి 14 సం॥ల వయస్సులోపు బాల బాలికలందరూ బడిలోనే ఉండాలని తెలియజేస్తూ బాలలు బాలకార్మికులుగా మారడం వలన వారిపై హింస వేధింపులు మరియు అక్రమ రవాణా వంటి పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉన్నదని కావున బాలలు ఎవరైనా కార్మికులుగా ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు లేబర్ ఆఫీసర్‌కు తెలియజేయాలని పిలుపునిచ్చారు.




నెక్కలం గొల్లగూడెం గ్రామంలో నిర్వహించిన బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గ్రామంలో రమేష్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకు రావడానికి ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ సంయుక్తంగా తీసుకు రావడానికి ఐక్యరాజ్య సమితి అవతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారని తెలిపారు. బాలలు చిన్న వయస్సులో పనిచేయడం వల్ల అనారోగ్య సమస్యలకు గురవుతారాని, శారీర, మానసిక, లైంగిక వేధింపులకు గురవుతారని, బాలలను చదివించి వారికి మంచి భవిష్యత్ అందించాలని ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ యొక్క ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం నాడు వడ్లమాను గ్రామంలో వీధులలో బాలల రక్షణ కమిటి సభ్యులు బాలలు తిరుగుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన నినాదాలతో ర్యాలీలు చేస్తూ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో రాజకుమారి మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ ప్రధాన కారణం పేదరికమేనని వక్తలు పేర్కొన్నారు. కొంతమంది చిన్నారులు తప్పక పని చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని, వారు పని చేస్తేనే తిండి తినగలిగే దినావస్థలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కుంటుంబం గడవడం కోసం పిల్లల్ని పనుల్లోకి పంపడం జరుగుతోందని ఇందుకు కటుంబ ఆదాయాలు పెరగక పోవడం, పేదరికమే కారణమన్నారు. పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం ఉందన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.




ఈ కార్యక్రమంలో అడవినెక్కల్లం, పోతవప్పాడు, నింవాద్రిఅప్పారావుపేట గ్రామాలలో బాలల సంబంధిత కమిటీ సభ్యులు బాలలు అందరు కలసి గ్రామంలో బాలలు అందరు పనిలో కాదు బడిలో ఉండాలని నినాదాలు చేస్తు ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్, జిల్లా కోఆర్డినేటర్స్, పి. దివ్య, పి. ప్రమోద్, గ్రామ సర్పంచ్‌లు, యల్. రమేష్, వి. రాజు, జె. లక్ష్మీకుమారి, సెక్రటరీ నాగేంద్రబాబు, వెంకన్నబాబు, గోపాలకృష్ణ, గ్రామంలో ఆశావర్కర్స్ మరియు అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్, బాలల పంచాయితీ బాలలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక మాసం – 2023

## జనచేతన ఆధ్వర్యంలో :



అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 12 జూన్ 2023న సీతాం పేట మండలం, వజ్జాయిగూడ, కోడిశ గ్రామాలలో, పాలకొండ పట్టణ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జనచేతన సంస్థ నిర్వహించిన చైతన్య కార్యక్రమంలో ఏపీ ప్రో.చైల్డ్ గ్రూప్ క్రాఫ్ వారు రూపొందించిన బాలకార్మిక వ్యతిరేక మాసం జూన్ 2023 గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి బగాది శశిభూషణ్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్ లాంటి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ వివిధ పథకాల ద్వారా వారిని అదుకునేదుకు కృషిచేస్తుందని తెలిపారు. చైతన్య కార్యక్రమంలో భాగంగా ఈ నెలంతా వివిధ పాఠశాల, అంగన్‌వాడి, సచివాలయం, బస్టాండ్, పట్టణ కూడలిలో గోడపత్రికలను అతికిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. రేణుకా దేవి, బి. శ్రీదేవి, ఎన్. భారతి రత్న, కె. ప్రభావతి, యం. లత, యం. ఉష, ఎ. రవికుమార్, పి. శ్రీరాములు, యన్.ప్రకాశరావు, అంగన్‌వాడీ కార్యకర్త యస్. సునీత, మహిళా పోలీస్ యస్. అప్పలమ్మ, సచివాలయం సిబ్బంది, జన చేతన కో–ఆర్డినేటర్ యం. సరస్వతి, పలువురు పిల్లలు, తల్లిదండ్రులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ :



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరం కలసికట్టుగా పనిచేయాలని జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధారిటీ సభ్యులు గేదెల సత్యం అన్నారు. డిస్ట్రిక్ట్ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన సత్యం మాట్లాడుతూ బాలల జీవితానికి, వారి హక్కులకు

భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యతని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాలల హక్కుల విభాగం, పోలీస్ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్ వచ్చిన తర్వాత బాల కార్మికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు వివిధ అంతర్జాతీయ నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక లేమి వంటి కారణాల రీత్యా బాల కార్మిక వ్యవస్థ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ చైర్మన్ పి. చిట్టిబాబు మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. జూన్ నెలను బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మాసంగా నిర్ణయించి చైతన్య కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్, అసోసియేట్ జిల్లా చైర్మన్ బవిరెడ్డి శంకరరావు, విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు బొంగ బాను మూర్తి, న్యాయవాది పైల సురేష్ కుమార్, డొమెస్టిక్ వర్కర్స్ ఫోరం జిల్లా కో-ఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రో. చైల్డ్ గ్రూప్, కేసలి సంస్థ ఆధ్వర్యంలో




బడి ఈడు పిల్లలంతా తప్పనిసరిగా తరగతి గదుల్లోనే ఉండాలని, వారితో పనులు చేయిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తప్పవని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు హెచ్చరించారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విజయవాడకు చెందిన క్రాఫ్ నిర్వాహకులు రూపొందించిన గోడపత్రులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోట నుంచి మూడులాంతర్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఈనెల 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఏటీ. శ్రీనివాసులు, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ జి. హిమబిందు, సభ్యురాలు భవానీ, సీఐ బి. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం :** బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడకు చెందిన క్రాఫ్ సంస్థ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, పలు సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలలు కోసం రూపొందించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని, 2025 నాటికి పూర్తిస్థాయిలో బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలని కోరారు. రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత సమాజం నిర్మించాలంటే బాలలు పనికి కాకుండా పాఠశాలలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి. హిమబిందు సభ్యులు భవాని, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఎటి శ్రీనివాసులు, వన్‌టౌన్ సిఐ బి. వెంకటరావు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి ఆల్లు సత్యనారాయణ, నాగరాజు, సంధ్య, వెంకటరావు, న్యాయశాఖ, చైల్డ్ లైన్, ఎన్జీవో యూత్ క్లబ్, ఎస్‌బిసిసి జిల్లా కో ఆర్డినేటర్ బి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ చైల్డ్ రైట్స్ ఫోరమ్ :



ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, విశాఖ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ రూపొందించిన పోస్టర్‌ను మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సాధికారిక అధికారిని డి. వెంకటేశ్వరి ఎమ్.వి.పి లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2002 సంవత్సరం నుంచి అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పాటిస్తోందని, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు కలిసి సంయుక్తంగా కృషి చేసినపుడు బాలకార్మికులను తగ్గించవచ్చని అన్నారు. ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి మాట్లాడుతూ భారతదేశం అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడికాని 11 డిసెంబర్ 1992న బాల కార్మికులకు సంబంధించిన సమస్యలపై కొన్ని రిజర్వేషన్‌లతో ఆమోదించిందని, భారతదేశంలో, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు పనిచేయకూడదనే చట్టం ఉంది, కానీ బాల కార్మికులపై పూర్తి నిషేదం లేదు. "ప్రమాదకరం"గా భావించే పరిశ్రమలు మినహా చాలా పరిశ్రమలలో పిల్లలు పనిచేస్తున్నారని, పద్నాలుగు సంవత్సరాలలోపు పిల్లలు ఎటువంటి పనిలోనూ ఉండరాదని అన్నారు. అనాధలు, ఒంటరి మహిళల పిల్లలు, ఆర్థికంగా పతనం చెందిన కుటుంబాల పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారని, కోవిడ్ తరువాత ఇది మరింత ఎక్కువైందని ఆయన అన్నారు. ఈ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరినపుడు పరిస్థితి మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెన్ ఫౌండేషన్ పి. సంతోష్, చైతన్య స్రవంతి సంస్థ డైరెక్టర్ ఎం. మాలిని, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరం :



ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా రాష్ట్ర హెూం, విపత్తుల శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పోస్టర్ ఆవిష్కరించారు. మంత్రి కార్యాలయంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్, ఏ.పి. ప్రో చైల్డ్ గ్రూప్, గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్ ఈ గోడపత్రికను రూపొందించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ 2002లో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ప్రారంభించింది. బాలకార్మి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన కల్పించి వారిని పనిలో కాకుండా...

బడిలో చేర్పించేలా చూడాలని, జగనన్న బాలల సంక్షేమం కొరకు జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మ ఒడి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, వాటిని వినియోగించుకుని బాలలు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మంత్రి వనిత పిలుపునిచ్చారు. బాలల అభివృద్ధికి కృషి చేస్తున్న స్వచ్ఛంధ సేవా సంస్థలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి జాంపేట లూథరన్ ఎయిడెడ్ హైస్కూల్‌లోని మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హ్యూమన్ రైట్స్ క్లబ్ సభ్యులు  బేబీ, జాహ్నవి, ఉదయ్, గిరీష్, నాగేశ్వరరావు, డానీ అబ్బాలోము, గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్ సభ్యులు టి. మార్టిన్ సుధాకర్ తదితరులు  పాల్గొన్నారు.

## పశ్చిమ గోదావరి ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :




బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపి ప్రో చైల్డ్ గ్రూప్ క్రాఫ్ వారు రూపొందించిన "బాల కార్మిక వ్యతిరేక మాసం గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. లేబర్ డిపార్ట్‌మెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్, డిసిపిఓ యూనిట్ మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో బిబిఎ చంద్రశేఖర్, నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు, స్విఫ్ట్ సంస్థ అధినేత కే హెరాల్డ్ బాబు, యాపిల్ సంస్థ సభ్యులు, ఎఫ్ఆర్ఈఈ సొసైటీ మేడిశెట్టి గిరిబాబు, భూపతి అప్పరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రో.చైల్డ్ గ్రూప్ గుడ్ షెఫర్డ్ కాన్వెంట్, మంగళగిరి :



బాలకార్మిక వ్యవస్థనుకు ప్రధాన కారణం పేదరికమేనని తుళ్లూరు ఎంపీడీఓ బి. శివన్నారాయణ అన్నారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దిన్సోతవం సందర్భంగా మంగళగిరి గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిచారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు స్వచ్ఛంద సంస్థల

సహకారం అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు బాలలు, మహిళల హక్కులు, రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్న గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ నిర్వాహకులను అభినందించారు. ఏపీఎం చిన వీరయ్య, శ్రీనిధి బ్యాంక్ డీజీఎం ఎం. హృదయ రాజు మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు విద్య దోహదం చేస్తుందని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా అతిథులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధి లత, ఈవోపీఆర్డి నాగానంద్, ఎస్ఐ రాంబాబు, మారుతి మహిళా సొసైటీ డైరెక్టర్ బి. గిరిజ, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్ వైజర్ సునీత, కార్డ్స్ సంస్థ సెక్రటరీ దాములూరి పోతురాజు, వీఆర్ఓలు, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరు ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ :

విద్యాహక్కు చట్టం ప్రకారం బాలలు బడిలోనే ఉండాలని పనికి పంపించరాదని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు




వెలగపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, ఎన్ డి సి ఆర్ ఎఫ్ నెల్లూరు వారి సహకారంతో హెడ్స్ డైరెక్టర్ ఎన్ డి సి ఆర్ ఎఫ్ ఆత్మకూర్ డివిజన్ ఇంఛార్జ్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏ ఎస్ పేట మండలం ఎంపీడీవో, ఎమ్మార్వో ఎంఈఓలతో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. తహసిల్దార్ రమణారావు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రభుత్వం అనేక పథకాలు చేసింది అని అన్నారు. అలాగే అనేక చట్టాలు ఉన్నాయన్నారు వీటిలో భాగంగా ఉచిత నిర్బంధ విద్య ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ స్మైల్ లాంటి పథకాలు ఉన్నాయన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక లాంటి అనేక పథకాలు ఉన్నాయన్నారు. 14 సంవత్సరములలోపు బాలలను ఏ పనిలో పెట్టుకుని పని చేయించిన 14 సంత్సరముల నుంచి 18 సంవత్సరాలలోపు కౌమార బాలలను ప్రమాదకరమైన పనులలో పెట్టుకుని పని చేయించిన నేరము అలా బాలలను కార్మికులుగా పని చేస్తుంటే వెంటనే 1098 నెంబర్‌కు తెలియజేసి బాలలను రక్షించవలసి ఉంటుందని హెడ్స్ సంస్థ డెరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ పిల్లలను దొంగతనంగా అక్రమ రవాణా చేయడాన్ని ఆపడం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం బాల కార్మికులు బడిబాట పట్టేలా చూడటం ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవం లక్ష్యము అన్నారు. ఎంపీడీవో ఎం భాస్కర్ మాట్లాడూ తల్లిదండ్రులు అనాధలు కావడం కుటుంబం పేదరికంలో ఉండటం నిరక్షరాస్యత తదితర అంశాల వల్ల బాలలు కార్మికులుగా మారుతున్నారని సూచించారు.

## కర్నూలు జిల్లా ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్ :

బాలలను పనిలో పెట్టుకునే షాపుల యాజమానులకు జైలే గతి అవుతుందని డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారిని ఉన్నతంగా చదివించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనికోరారు. అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా చైల్డ్ ఫోరం, చైల్డ్ రైట్స్

అడ్వకసీ ఫౌండేషన్–క్రాఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ గాంధీ విగ్రహం ఎదుట పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి రాజ్ విహార్ వరకు విద్యార్థులు, ఉద్యోగినులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ లేబర్ కమిషనర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్న కాలంలోనూ పిల్లలను బడికి పంపకుండా పనులకు పంపడం దారుణమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందిచాల్సిన బాధ్యత వారిపై ఉంటుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాభేగం, ఎన్‌సీఎల్‌పీ అధికారి రంగారెడ్డి, దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీ శారద, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, చైల్డ్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. విజయరాజు, బత్తుల చిన్నయ్య, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రదీప్, సత్తి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం :

ప్రగతి సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మిక దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గోడపత్రికలను రేణిగుంట డిఎస్పీ భవ్యకిషోర్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ 18 సంవత్సరముల వయస్సు లోపల ఉన్న పిల్లలను ఎవరు పనికి పెట్టుకోరాదని అలా ఎవరైనా పిల్లలను పనికి పెట్టుకొన్నట్లైనా వారిపై బాల కార్మిక చట్టం ప్రకారం చట్ట పరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రగతి డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు మండలాలలో ఏడు రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా బడి ఈడు పిల్లలను వారి తల్లిదండ్రులు పనికి పంపకుండా బడికి పంపవలేనని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రగతి కో–ఆర్డినేటర్ తులసిరామ్ రెడ్డి, మండల కో–ఆర్డినేటర్ జయలక్ష్మి పాల్గొన్నారు.



# ఒక్క నెలలోనే 855 మంది బాలలను సమీక్షిగా రక్షించారు !




ఆంధ్రప్రదేశ్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ లేబర్ డిపార్ట్‌మెంట్, ఏపీ సిఐడి ఆంధ్రప్రదేశ్ పోలీస్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, బచ్‌పన్ బచావో ఆందోళన్, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్, కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, పార్ట్‌నర్ సంస్థలు మరియు ఇతర స్వచ్ఛంధ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఒక స్పెషల్ డ్రైవ్‌గా జూన్ నెల మొత్తాన్ని **"యాక్షన్ మంత్"** గా నిర్వహించారు. నేషనల్ కమిషన్ ఆఫ్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) పిలుపు మేరకు 2023, జూన్ 1 నుంచి 30 వరకు బాలకార్మిక నిర్మూలన మాసంగా గుర్తించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ, లేబర్, మహిళా సంరక్షణ, కార్మిక, ఎడ్యూకేషన్ శాఖ, ఎన్జీవోస్ సమన్వయంతో నెలరోజులపాటు శ్రమించారు.

ఈ యాక్షన్ మంత్‌లో భాగంగా మొత్తం 855 మంది బాలలను విముక్తి చేశారు, వీరిలో 773 మంది బాలురు, 82 మంది బాలికలు. వీరిలో 723 మంది బాల కార్మికులు కాగా 46 మంది అక్రమ రవాణా బాధితులు, 35 మంది వీధి బాలలు, 51 మంది బడి బైట బాలలుగా గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా 22 ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్‌లు నమోదు అయ్యాయి. 12 మంది అక్రమ రావాణా నిందితులు అరెస్ట్ అయ్యారు. జూన్ నెల 30వ తేది వరకు 567 కనీస వేతనాలు కింద కేసులు ఫైల్ అయ్యాయి వాటిలో భాగంగా రూ. 14,85,260 ను పంచారు. సమగ్ర శిక్ష కింద 107 మంది బాలలను బడిలో చేర్పించడం జరిగింది అలాగే 33 మంది బాలలను ఓపెన్ టెన్త్ పరీక్షలకు తయారు చేస్తున్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈ యాక్షన్ మంత్ మొత్తంలో 2700 తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగింది. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేఖ దినోత్సవం నాడు 26 జిల్లాల్లో బాలకార్మిక వ్యవస్థను వ్యతిరేకిస్తు ర్యాలీలు, 33 అవగాహన సదస్సులు చేయడం జరిగింది. ఈ యాక్షన్ మంత్ ప్రణాళికలో భాగంగా 26 జిల్లాల్లో జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది.

ఆపరేషన్ స్వేచ్ఛ ముగింపు సందర్భంగా గుంటూరు సీఐడీ కార్యాలయంలో ముగింపు సదస్సు జూన్ 30న నిర్వహించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఆపరేషన్స్ స్వేచ్ఛ పేజ్ –2లో జూన్ 26 వరకు 728 మంది బాలకార్మికులకు స్వేచ్ఛ నిచ్చారు. వీరిలో 654 మంది బాలురు, 74 మంది బాలికలు ఉన్నారు. 26 జిల్లాల పోలీసులతో పాటు విజయవాడ గుంతకల్ రైల్వే పోలీస్‌లు పాల్గొన్నారు. ఆపరేషన్ స్వేచ్ఛ పేజ్ –2 ముగింపు సమావేశం ఏపీ సీఐడీ అడిషనల్ డీజీ యన్ సంజయ్ ఆదేశాల మేరకు గుంటూరు సీఐడీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ కేసలి అప్పారావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.



ఆపరేషన్ స్వేచ్ఛ పేజ్-1, స్వేచ్ఛ పేజ్-2 పూర్తి సమాచారం పొందుపరచిన కరపత్రాన్ని విడుదల చేశారు. జూన్ 26 వరకు ఉన్న డేటా ప్రకారం 594 పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. 160 మందిని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్‌కు పంపించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఏహెచ్‌టియు శాఖ, కార్మిక శాఖని, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లీగల్ సెల్ ఆథారిటినీ ఎన్‌జీవోలను కేసలి అప్పారావు అభినందించారు. ఈ యాక్షన్ మంత్‌లో నమోదైన ఘణంకాలను ఒక రిపోర్ట్ కార్డ్ గా తయారుచేసి విడుదల చేశారు. మునుపెన్నడు లేని విధంగా అద్భుతంగా సమన్వయంతో పనిచేసి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలం చేసేందుకు కృషి చేశానన్నారు.

"ఆపరేషన్ స్వేచ్ఛ" కార్యక్రమాన్ని పేజ్ -1, 2ని రూపొందించి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి బాలకార్మిక వ్యవస్థ నుండి పిల్లలకు స్వేచ్ఛను కల్పించి, బాలకార్మికుల వివరాలను సేకరించి కరపత్రం రూపకల్పన చేసిన సీఐడీ మహిళా సంరక్షణ విభాగం ఎస్పీ కే.జీ.వీ. సరితను ప్రత్యేకంగా అభినందించారు.



ఈ కార్యక్రమంలో ఏపీ సీఐడీ ఎస్పీ కే.జీ.వీ. సరిత మాట్లాడుతూ ఆపరేషన్ స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని, అన్ని శాఖల సమన్వయంతో ఇంకా మంచి కార్యక్రమం రూపొందించి మహిళల కోసం బాల బాలికల కోసం ఏపీ సీఐడీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ స్వచ్ఛంధ సంస్థలు ప్రతినిధులను కే.జీ.వీ సరిత ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యఅతిధి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావుని సత్కరించారు. లేబర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ కమిషనర్ ఎ. గణేష్ మాట్లాడుతూ ఈ యాక్షన్ మంత్ కు లేబర్ శాఖ కమిషన్ ఎం.వి. శేషగిరిబాబు ఐఎయస్ ప్రోత్సహాన్ని అందించడమే కాకుండా ప్రతి జిల్లాకు జిల్లా కార్మికశాఖకి రూ. లక్ష మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీ సమగ్ర శిక్ష కన్సల్టెంట్ గీత, గుంటూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమీళ, గుంటూరు జిల్లా బాలికల సంరక్షణ అధికారి దుర్గ, గుంటూరు ఏహెచ్‌టియు ఏ.ఎస్.ఐ బేబీ రాణి, బచ్‌పన్ బచావో ఆందోళన స్టేట్ కో-ఆర్డినేటర్ తిరుపతిరావు, చంద్రశేఖర్, క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ తంబి, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి నవీన్, కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ పార్ట్‌నర్ యన్‌జివో వాసవ్య మహిళా మండలి సిబ్బంది, క్రాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిషేద చట్టం-2006 పై నాలుగు జిల్లాల ప్రాంతీయ సదస్సు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ గౌరవనీయులైన డాక్టర్ కె. అప్పారావు సూచనల మేరకు మరియు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ గారైనటువంటి గౌరవనీయులు శ్రీమతి ఎం.వి. సునీత ఆదేశముల మేరకు ఎన్టీఆర్ జిల్లా కృష్ణాజిల్లా మరియు ఏలూరు జిల్లా పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్ట్ డైరెక్టర్‌లకు మరియు సిడిపిఓలకు, సూపర్‌వైజర్లకు అదేవిధంగా డిసిపియు సిబ్బందికి బాల్య వివాహాల నిషేద చట్టం 2006 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 13 నిబంధనలపై ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానంగా జాయింట్ డైరెక్టర్ అయినటువంటి శ్రీమతి కె. ఉమారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.జె.డి మాట్లాడుతూ నాలుగు జిల్లాల్లో ఇంతటి చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ బాల్య వివాహాల నివారణలో మన డిపార్ట్మెంట్ ప్రధానమైనటువంటి పాత్ర వహించి బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేసి బాల్య వివాహ రహిత రీజియన్‌గా తయారు చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జె. రాజేంద్రప్రసాద్ మరియు శ్రీమతి ఆదిలక్ష్మి చైల్డ్‌రైట్స్ కమీషన్ నుంచి హాజరవటం జరిగింది. అదేవిధంగా శ్రీమతి జి. దేవి ఫుడ్ కమిషన్ నుంచి ఈ కార్యక్రమమునకు హాజరవటం జరిగింది.




ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానంగా రీజియన్ స్థాయిలో ఎక్కడైతే బాల్యవివాహాలు జరగటానికి ఆస్కారం ఉన్నదో ఆ ప్రాంతాల్ని ప్రధానంగా గుర్తించి ఆ ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణ బాల్య వివాహాల నిషేద చట్టం 2006 గురించి మరియు జీవో ఎంఎస్ నెంబర్ 13 యొక్క నిబంధనలు గురించి కూడా తెలియపరచడం జరిగినది. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి అమ్మఒడి, నాడు నేడు, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన, జగనన్న గోరుముద్ద, వైయస్సార్ కంటి వెలుగు, సంపూర్ణ పోషణ, అభియాన్ కళ్యాణమస్తు వంటి సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిని కూడా ప్రతి ఒక్క కుటుంబం ప్రతి ఒక్క చిన్నారి ఉపయోగించుకొని తద్వారా ఉన్నత చదువులు చదివి ప్రయోజకులుగా కావాలని తెలియజేయుట జరిగినది.

అదేవిధంగా శ్రీమతి ఆదిలక్ష్మీ మాట్లాడుతూ చట్టంలో ఎవరైతే ఈ చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ ఆఫీసర్ ఉన్నారో మండల స్థాయిలో గ్రామ స్థాయిలో నెలకు ఒకసారి ఈ బాల్య వివాహాలపై సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎవరైనా చిన్నారులు డ్రాప్ అయినా, తప్పిపోయిన, పారిపోయిన అదేవిధంగా బాల్య వివాహాలు చేస్తున్నారని తెలిసిన వెంటనే లోకల్‌గా ఉన్నటువంటి మహిళ పోలీసు అదేవిధంగా అంగన్వాడి టీచర్ అలాగే స్కూల్ టీచర్స్, డ్వాక్రా సంఘం లీడర్స్ మరియు స్వచ్ఛంధ సంస్థలు గుర్తించి స్థానికంగా ఉన్నటువంటి వీఆర్వో ద్వారా కుటుంబాలను సందర్శించి కుటుంబ సభ్యులు యొక్క సహకారంతో వెంటనే బాల్య వివాహాల్ని ఆపగలిగినవారము అవుతాము అలాగే ఆరికట్ట కలిగినవారము అవుతామని తెలియజేశారు. ఒకవేళ బాల్యవివాహాలు జరిగినవి అని తెలిసినప్పుడు చట్ట ప్రకారం ఎవరైతే అధికారులు ఉన్నారో వారు శాఖపరమైనటువంటి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉన్నదని తెలియజేశారు.



శ్రీమతి జి దేవి ఫుడ్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో కొయ్యలగూడెం మండలంలో ఇలాంటి అనేక సంఘటనలు జరుగుతున్నప్పు డు మండలస్థాయిలో ఉన్నటు వంటి ఎస్ హెచ్ ఓ పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి ఎండిఓ, ఎంఈఓ, ఎమ్మార్వో, సిడిపిఓ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ బాల్య వివాహాల యొక్క ఆవశ్యత గురించి అలాగే బాల్య వివాహాలు జరగటం వల్ల జరిగేటటువంటి నష్టాలు గురించి ప్రభుత్వ అధికారులతో సమావేశము ఏర్పాటు చేసి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయడం జరిగిందని తద్వారా కొంత వరకు బాల్యవివాహాలను నివారించుట జరిగినది అని తెలియజేస్తూ కొయ్యలగూడెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా కూడా ప్రభుత్వ అధికారులు అందరి సమక్షంలో తీర్మానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించినటువంటి క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి మాట్లాడుతూ బాల్య వివాహాలు గురించి నేటికి మాట్లాడుకోవటం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటన జరిగినప్పుడు కుటుంబాలు కొంత సంఘర్షణకు లోనవుతూ ఉంటాయని అందువల్ల ఎవరైతే చట్ట ప్రకారం అధికారులు ఉన్నారు వారందరూ కూడా ఈ బాల్య వివాహాలు చట్టం ఆవశ్యకతను మరియు నిబంధనలు మరియు చట్ట ప్రకారం ఉన్నటువంటి శిక్షలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియపరచటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు జిల్లాల నుంచి పిడీలు, సిడిపీవోలు, సూపర్‌వైజర్లు, డిసిపీయూ సిబ్బంది 100 పాల్గొనడం జరిగింది.

# బాలల సంబంధిత కమిటీ సమావేశం - ఏలూరు

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, పెదవేగి మండలం, పెదపాడు, దెందులూరు మండలంలోని 15 బాలలు స్నేహ గ్రామాలైన చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో ప్రతి 3 నెలలకు ఒకసారి బాలల సంబంధిత కమిటి సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్, సెక్రటరీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసు, హెల్త్ వర్కర్స్, అంగన్‌వాడి సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు మెంబర్స్, ఎస్.ఎమ్.సి. సభ్యులు మరియు బాలల పంచాయితీ బాలలు మొత్తం 30 మంది ఈ సమావేశంలో పాల్గొని ఆ గ్రామంలో బాలల సమస్యలను గురించి చర్చించుకుని తగిన నిర్ణయాలు తీసుకుని తీర్మానాలు తీసుకోవడం జరిగింది.



చొదిమెళ్ళ గ్రామంలో జరిగిన బాలల సంబంధిత కమిటి సమావేశానికి బి. విజయ్ కుమార్ కార్పొరేటర్ మాట్లాడుతూ పాఠశాల నందు ఒక 10 మంది ఆకతాయి పిల్లలు మత్తు పానియాలు తీసుకోవడం, చెడు అలవాట్లకు గురి కావడం జరుగుతుందని తెలుసుకుని తల్లితండ్రులని పిలిపించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తద్వారా బాలల పంచాయితీ బాలలు ఎవరైనా చెడు అలవాట్లకు గురి అవుతున్నట్లు తెలిస్తే మహిళా పోలీస్‌కు తెలియజేయాలని మాట్లాడటం జరిగింది.



జాలిపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన బాలల సంబంధిత కమిటీ సమావేశానికి హాజరైన జాలిపూడి మహిళ సంరక్షణ కార్యదర్శి అపర్ణ (ఆశా), బి. మేరి అంగన్‌వాడి టీచర్, యల్. జీవనజ్యోతి పాల్గొన్నారు. మహిళ సంరక్షణ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో తల్లి చనిపోయి తండ్రి వద్ద ఉన్న బాలిక గురించి మాట్లాడారు. భువన తల్లి చిన్న వయస్సులో చనిపోయింది. తండ్రి వద్ద ఉంటుంది. 10వ తరగతి పూర్తి చేసింది, వయస్సు వచ్చిన పాపని తండ్రి వద్ద ఉంచడం మంచిది కాదని హోంలో పెట్టి చదివించాలని మాట్లాడడం జరిగింది. ఈ విధంగా గ్రామంలో బాలల రక్షణ కమిటీ పనిచేయడం జరుగుతుంది.



ఏలూరు మండలం మోతేవారి తోటలో ఏర్పాటు చేసిన బాలల సంబంధిత కమిటీ సమావేశానికి సచివాలయ వెల్ఫేర్ కె. శ్రీనివాసరావు, మహిళ సంరక్షణ కార్యదర్శి జి. ఫ్లోరా, అడ్మిన్ సెక్రటరీ శిరీష పాల్గొనడం జరిగింది. వెల్ఫేర్ సెక్రటరీ మాట్లాడుతూ వార్డులో పేపర్లు వేరుకుని (చిత్తు కాగితాలు) వేరుకునే పిల్లల్ని బడికి పంపించడం లేదు తల్లితండ్రులతో పాటు చిత్తు కాగితాలు వేరుకోవడానికి తీసుకు వెళ్తున్నారు పిల్లల్ని శ్రద్ధగా బడికి పంపించే విధంగా నిఘా పెట్టాలని తీర్మానించుకోవడం జరిగింది. భోగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బాలల సంబంధిత కమిటి సమావేశానికి హాజరయిన సర్పంచ్ జి. రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామంలో బాలల పంచాయితీ సమావేశం ద్వారా చర్చించుకున్న సమస్యలను పెద్దల కమిటీ సమావేశం అయిన 'సిఆర్‌సి' మీటింగ్‌తో చర్చించుకోవడం జరుగుతుంది. ఇది చాలా మంచి పద్ధతి అని వివరించారు. ఈ విధంగా చర్చించుకున్న వాటిలో ముఖ్యమైనది గ్రామంలో మంచినీటి పైపు లీకు అవ్వడం కారణంగా మంచి నీరు వృధా అయ్యి ఇంటి కుళాయిలు రావడం లేదు అని చర్చించుకున్నారు. సమావేశంలో పాల్గొన్న పంచాయితీ కార్యదర్శి పంచాయితీ నిధుల నుండి కొంత డబ్బులతోని ఆ పని వెంటనే పూర్తి చేయించడం జరిగింది. ఈ విధంగా బాలల సంబంధిత కమిటీ సమావేశంలో తీర్మానాలు తీసుకోవడం జరుగుతుంది.


## బాల్య వివాహాల నివారణకు ప్రభుత్వం చర్యలు

రాష్ట్రంలో బాల్య వివాహాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. 18 ఏళ్లకు ముందే బాలికల వివాహాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని, ఈ సాంఘిక దురాచారాన్ని అంతమొందించడానికి అధికారులు, పౌర సమాజ సంస్థలు మొత్తం సమాజాన్ని కలుపుకొని కేంద్రీకృత విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా బాల్య వివాహాలు జరగకుండా స్పష్టమైన వ్యూహాన్ని సూచించేందుకు మహిళా కలెక్టర్లు, ఎస్పీలతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్. జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్ .నాగలక్ష్మి అధ్యక్షతన కాకినాడ కలెక్టర్ కృతిక శుక్ల, తూర్పుగోదావరి కలెక్టర్ కె. మాధవీలత, పశ్చిమ గోదావరి కలెక్టర్ పి. ప్రశాంతి, అనంతపురం కలెక్టర్ ఎం. గౌతమి, కర్నూలు జిల్లా కలెక్టర్ జి. సృజన, శ్రీకాకుళం ఎస్పీ జీఆర్ రాధిక, విజయనగరం ఎస్పీ దీపికా పాటిల్, ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ సభ్యులుగా కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విజయనగరం ఎస్పీ దీపికా పాటిల్ కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

ఈ కమిటీ  బాల్య వివాహాల నివారణకు స్పష్టమైన వ్యూహాన్ని సూచిస్తూ ఈ నెలాఖరులోగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. 'బాల్య వివాహాలు ప్రస్తుత జనరేషన్‌తో పాటు భవిష్యత్ జనరేషన్‌పైన దుష్ప్రభావం చూపుతాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఉద్పాదకత, ఆరోగ్యంతో పాటు సామాజిక పరిమితులపై ప్రభావం చూపిస్తాయని తెలిపింది. ఐదో జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే ప్రకారం దేశంలో, రాష్ట్రంలోనూ బాల్య వివాహాల సంఖ్య ఎక్కువగా ఉందని, ఈ సాంఘిక దురాచారాన్ని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన - కృష్ణాజిల్లా



కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గోపవరపుగూడెం, కొండపావులూరు, పురుషోత్త పట్నం, ముస్తాబాద, సావర గూడెం, నూరంపల్లి, మాదలవారిగూడెం, గ్రామాలలో ఎన్టీఆర్ జిల్లా, విజయవాడలోని వైయస్సార్ కాలనీ అర్బన్ వార్డు నందు ఏలూరు జిల్లా అగ్గిరిపల్లి మండలంలోని, అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం, కనసపల్లి, పోతవరప్పాడు, రాజవరం, సింహాద్రి అప్పారావు పేట, వడ్లమాను చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడవినెక్కలం గ్రామంలో మహిళ కార్యదర్శి డి. మాధవి మాట్లాడుతూ బాలబాలికలు ఇద్దరూ చదువుకోవాలని బాలలు పనికి వెళ్ళడం నేరం వారిని పనిలో చేర్పించుకున్నా వారికి శిక్షపడుతుందని బాలలు పనిలో కాదు బడిలో ఉండాలని మాట్లాడి బాలకార్మిక నిర్మూలన (పోస్టర్స్) గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. నెక్కలంగొల్లగూడెం గ్రామంలో "బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక మాసం" గోడపత్రికను గ్రామ సర్పంచ్ యల్. రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బాలలు ఎక్కడైన పనికి వెళ్ళుతూ ఉంటే వారిని గుర్తించి అధికారులకు తెలియజేయాలని బాలలు అందరూ బడికి వెళ్ళెల చేయాల్సిన బాధ్యత మన గ్రామంలో మనందరి పైన ఉందని తెలియజేశారు. వడ్లమాను గ్రామంలో సర్పంచ్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ బాలలు పనికి వెళుతుంటే వారిని చదువుకునేల వారి తల్లిదండ్రులు కలసి కౌన్సిలింగ్ ఇవ్వాలి, చదువు గురించి తెలియజేయాలి బాలలు పనికి వెళ్ళడం నేరం బడిలో అందరు వుండాలి మన ప్రభుత్వం బాలలు చదువుకు కావలసిన సదుపాయాలు కల్పిస్తూ వారి చదువుకు సహాయపడుతున్నారు అని బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక మాసం గోడపత్రికను ఆవిష్కరించి ఈ యొక్క గోడపత్రికలను గ్రామంలో ప్రధాన సెంటర్లలలో అంటించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించటం జరిగింది.




పోతవరప్పాడు గ్రామంలో బాలకార్మిక వ్యతిరేక మాసం వ్యవస్థ గోడపత్రికను ఉపసర్పంచ్ కె. సారమ్మ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి మాట్లాడుతూ బాలలు పనికి వెళ్ళడం ద్వారా శ్రమ దోపిడి జరుగుతుందని అదేవిధంగా ఆడపిల్లలు పనికి వెళ్ళడం వలన వారిపై లైంగిక వేధింపులు జరిగే అవకాశం ఉందని బాలలను చదువుకునేలా వారికి కావలసిన విద్య, రక్షణ, ఆహారం వంటి అవసరతలను వారికి అందేలా మనం కృషి చేయాలని మన గ్రామంలో బాలలు చదువుకునేలా చూడాలని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక మాసం గోడపత్రికను గ్రామంలో ప్రధాన సెంటర్‌లలో అంటించి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. సింహాద్రి అప్పారావుపేట గ్రామంలో బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకమాసం పోస్టర్‌ను గ్రామ యం.పి.టి. సభ్యురాలు నిర్మల కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలు పనికి వెళ్ళకుండా చదువుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా బాలలు పనికి వెళ్ళడం ద్వారా మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని దీని వలన పిల్లల భవిష్యత్ పాడవుతుండడంతో పాటు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని బాలలు పనికి వెళ్ళడం చట్టరీత్యా నేరం కావున పిల్లల తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను గురించి ఆలోచించి చదువుకునేలా చేయాలని మాట్లాడడం జరిగింది.



ముస్తాబాద్ గ్రామంలో బాలల కార్మిక వ్యవస్థ నిర్మూలన కార్యక్రమ గోడపత్రిక ఆవిష్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో 18 సం॥లలోపు బాలలందరూ చదువుకోవాలని బాలలు పనికి వెళ్ళడం ద్వారా వారి జీవితంలో సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. గోడపత్రికలను గ్రామంలో వివిధ ప్రదేశాలలో అంటించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాఫ్ సిబ్బంది జె. జ్యోతి, యం. శైలజ, యన్. ప్రేమ కుమారి, జె. శ్రీ హరిత, యన్. నాగ మల్లేశ్వరా, కె. రత్నమేరి, యి. శిరీష మరియు కో-ఆర్డినేటర్స్ పి. దివ్య, పి. ప్రమోద్, బాలలు పంచాయితీ బాలలు, గ్రామ సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు నిలుపుదల చేద్దాం - బాల్యమును కాపాడుదాం !




కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, ముస్తాబాద్ గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిలుపుదల చేద్దాం ! బాల్యమును కాపాడుదాం అనే కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో 18 సం॥లు నిండకుండానే బాల్య వివాహాలు జరుగుతున్నాయి బాల్య వివాహాలు జరగడం వలన బాలలు తమ బాల్యాన్ని కోల్పోతారు మరియు చదువును కోల్పోతారు అంతేకాకుండా బాల్య వివాహాల వలన మానసిక, శారీరక రుగ్మతలకు దారితీస్తుంది చిన్న వయసులో పెళ్ళిళ్ళు చేయడం వలన పుట్టబోమే బిడ్డలకు అనారోగ్య సమస్యలు ఎదురవుతూ ఉంటాయి, ఎవరైనా బాల్యవివాహాలు తలపెడితే వెంటనే పోలీసు వారికి 100, లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారికి, మహిళా హెల్ప్ లైన్ 181 వారికి, సమాచారం తెలియజేసి బాల్య వివాహాల నిలుపుదలకై తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ గన్నవరం ప్రాజెక్ట్ ముస్తాబాద్ సెక్టర్ సూపర్‌వైజర్ సిహెచ్. నాగ పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం కాబట్టి గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే సీ.ఎం.పీ.వో అధికారులకు సమాచారం తెలియజేయాలని బాల్యవివాహం చేయడం వలన బాలలు బంగారు భవిష్యత్తు పాడవుతుందని ప్రతి ఒక్కరు బాలల భవిత కొరకై పని చేయాలని బాల్య వివాహాలు నిలుపుదల చేద్దాం బాల్యమును కాపాడుదాం అనే ఈ కార్యక్రమం ద్వారా ఆలోపై మైక్ ఏర్పాటు చేసి గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన విధానం ప్రయోజన కరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్-క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ సిహెచ్. ప్రభాకర్, పి. ప్రమోద్, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జె. నాన్నారావు,



ఏఎన్ఎం. హరిత, గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి కె. దీప్తి, అంగన్‌వాడీ టీచర్స్ అనిత, రాజేశ్వరి, వనజ, ఝాన్సీ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.





కృష్ణాజిల్లా గన్నవరం మండలంలో 7 బాలల స్నేహ గ్రామాలైనా గోపవరపు గూడెం, కొండపావులూరు, పురుషోత్తం పట్నం, ముస్తాబాద్, సావరిగూడెం, సూరంపల్లి, మాదలవారి గూడెం గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ కో–ఆర్డినేటర్స్ సిహెచ్. ప్రభాకర్, పి. ప్రమోద్, గ్రామ వార్డ్ మెంబర్స్, అంగన్‌వాడీ టీచర్స్, యూత్, గ్రామ పెద్దలు, బాలల పంచాయితీ బాలలు, బాలల రక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ గుంటూరు




ప్రపంచ బాలకార్మికుల నిర్మూలన దినోత్సవమును పురస్కరించుకొని 2023 జూన్ 12 జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి హిందూ కాలేజ్ సెంటర్ వరకు బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కల్పించుటకు నిర్వహించిన ర్యాలీని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి జెండా ఊపి ప్రారంభించారు. జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు జిల్లాల్లో బాలకార్మికుల నిర్మూలనకు నిర్వహించే ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించినట్లు స్త్రీ, శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి బి. మనోరంజని తెలిపారు. ఈ ర్యాలీలో బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ కె. చంద్రశేఖర్‌రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జి. ప్రమీళా, సభ్యులు రాజకుమారి, దుర్గ భవాని, డియంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, స్టెఫ్ సీఈఓ పల్లవి, డిసియల్ శివప్రసాద్, ఆర్డిఓ ప్రభాకర్‌రెడ్డి, డీపీఓ కేశవరెడ్డి, క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సీస్ తంబి, లైన్ డిపార్ట్‌మెంట్స్ నుండి స్టేక్ హూల్డర్స్, లేబర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేఖ మాసం - గుంటూరు



గుంటూరు జిల్లా, పెద్దకాకాని మండలం, ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం, శేకూరు గ్రామంలో, తెనాలి మండలం హాఫ్ పేట గ్రామంలో, తుళ్ళూరు మండలం, నెక్కల్లు, వడ్డమాను, అనంతవరం, బోరుపాలెం, తాడికొండ మండలం, కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాల్లో మరియు గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండ వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక మాసం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ కాంట్రకుంట గురవయ్య మాట్లాడుతూ బాలలందరూ బడికి వెళ్ళే విధంగా చూడాలని, ఎవరైనా బాలలు బడికి దూరంగా ఉంటే వాళ్ళ తల్లితండ్రులతో మాట్లాడి పాఠశాలకు వెళ్ళే విధంగా చేయాలని 18 సంవత్సరాలలోపు బాలలను పనిలో పెట్టడం నేరమని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని కోరుతూ, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా బాలల రక్షణ కమిటీ సభ్యులు మరియు బాలల పంచాయితీ సభ్యులు పనిచేయాలని తెలియ జేశారు. గ్రామ సర్పంచ్ ఆలా సాంబశివరావు మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా బాలల రక్షణ కమిటీ సభ్యులు మరియు బాలల పంచాయితీ సభ్యులు పనిచేయాలని కోరుతూ, మన గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. క్రాఫ్ కో-ఆర్డినేటర్ జి. వెంకయ్య మాట్లాడుతూ జిల్లాలో జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు బాలకార్మికుల నిర్మూలన కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ రోజు మన గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించి అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలలను పనిలో పెట్టడం నేరమని, బాలలందరూ బడికి వెళ్ళే విధంగా చేయాలని పిలుపునిస్తూ, ప్రతి పాఠశాలలో జగనన్న విద్యా కానుక అందిస్తున్నామని తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో కొప్పురావూరు గ్రామ సర్పంచ్ ఆలా సాంబశివరావు, తంగెళ్ళమూడి గ్రామ సర్పంచ్ జె. కిషోర్‌బాబు, అనుమర్లపూడి గ్రామ సర్పంచ్ సుభాషిణి పాములు, శేకూరు గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల, పొన్నూరు ఐసిడియస్ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ. ఎస్. రమణ, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు గీతామాధురి, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల హెచ్.యం.



పి. రాంబాబు, క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ జి. వెంకయ్య, జయరాజు, స్రవంతి, మాధవి, శ్రావణి, గాయత్రి, శాంత కుమారి, పూజిత, షబానా, సుకన్య, సుమలత, ప్రియాంక, పల్లవి, సామ్రాజ్యం, పాల్ ప్రియాంక, ఆదిలక్ష్మి మరియు సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సభ్యులు, గ్రామ పెద్దలు, హైస్కూల్ సిబ్బంది, పి.యం.సి. సభ్యులు, పంచాయితీ వార్డు మెంబర్ మరియు బాలల పంచాయితీ బాలలు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను అంతం చేద్దాం ! బాలల ఉజ్వల భవిష్యత్తును కాపాడుదాం - ఏలూరు




ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, ఏలూరు మండలంలోని భోగాపురం గ్రామం, జాలిపూడి గ్రామం, మోతేవారి తోట ఏరియాలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాలల స్నేహ గ్రామాలలో బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం! బాలల ఉజ్వల భవిష్యత్తును కాపాడుదాం అనే నినాదంతో గ్రామమంతా ఆటోకు మైక్‌ను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమము నిర్వహించి ప్రజలకు, బాల బాలికలకు బాల కార్మిక వ్యవస్థ వలన ఎలాంటి నష్టాలు ఉన్నాయి అని బాలలను పనిలో పెట్టి పని చేయించడం వలన ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో ప్రతిఒక్కరికి అర్థమయ్యేలా మైక్ ద్వారా ప్రచారం చేయుట జరిగింది.


ఈ కార్యక్రమాన్ని ముందుగా గ్రామ సచివాలయం దగ్గర 15 మంది సభ్యులు బ్యానర్ పట్టుకుని బాల కార్మిక వ్యవస్థను అంతం చేయుటకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని మహిళా పోలీసు వివరించి బాలలందరికి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి వివరించి, ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ పంచాయితీ కార్యదర్శి కె. ధర్మావతి మాట్లాడుతూ గ్రామంలో బాల కార్మికులు లేని గ్రామంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత గ్రామ ప్రజలందరిది అని గుర్తించాలి. బడి బయట వున్న బాలలను గుర్తించి వారు బడికి వెళ్ళేలా వాలంటీర్స్, అంగన్‌వాడీ టీచర్స్, స్కూల్ టీచర్స్ బాలబాలికలు ప్రోత్సహించాలి. బాలలు బడిలో ఉండి చదువుకోవడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. విజ్ఞానాన్ని సంపాదించుకుంటారు కుటుంబంలో, గ్రామంలో, సమాజంలో గౌరవం పెరుగుతుందని బాలలందరు గుర్తించాలని బాలలకు సూచించారు. మన గ్రామంలో మోతుబారిన రైతులు వద్ద పిల్లలను పనిలో పెట్టి వారితో పనిచేయించకూడదని పని చేయించుట నేరమని తల్లితండ్రులు అవగాహనలు పెంచుకుని తమ పిల్లలను బడికి పంపించి వారి ఉజ్వల భవిష్యత్‌కు ప్రోత్సహించాలని గ్రామ ప్రజలకు, బాలబాలికలందరికి వివరించారు.

# గుంటూరు జిల్లా స్థాయి బాల్య వివాహ నిషేధ అధికారుల సమావేశం

జిల్లా స్థాయి బాల్య వివాహ నిషేద అధికారులతో ప్లానింగ్ & కో ఆర్డినేషన్ సమావేశాన్ని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్, గుంటూరు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమశాఖ సంయుక్తల ఆధ్వర్యంలో జూన్ 8వ తేదీన నిర్వహించడం జరిగింది. జిల్లాలో ప్రభుత్వ విభాగాల సిబ్బందితో పాటు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు కలిసి పని చేసినపుడు మాత్రమే బాల్య వివాహాలను నివారించగలమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో బాల్య వివాహాల నియంత్రణపై జిల్లా స్థాయి ప్రణాళిక, సమన్వయ సమావేశం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి బి. మనోరంజని అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిధులుగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఆదిలక్ష్మి, పద్మావతి హాజరయ్యారు. ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, వీఆర్వోలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు ఉమ్మడిగా పనిచేసి బాల్య వివాహాలను నిరోధించాలన్నారు. పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహం జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టం ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో ఎన్ని బాల్య వివాహాలు నిరోధించారనే వివరాలు తహసీల్దార్లు తెలుసుకుని... భవిష్యత్తులో జరగకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడో శనివారం గ్రామస్థాయిలో బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి బి. మనోరంజని వివరించారు. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ బాల్య వివాహాల నివారణపై రూపొందించిన గోడ పత్రికలను ఆదిలక్ష్మి, పద్మావతి ఆవిష్కరించారు. బాల్య వివాహాలు నిరోధిస్తామని సభికులతో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు రాజకుమారి, బచ్‌పన్ బచావో రాష్ట్ర కోఆర్డినేటర్ జి. తిరుపతిరావు, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సభ్యులు, మండల తహసీల్దార్లు, సీడీపీవోల, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సీస్ తంబి సంధానకర్తగా వ్యవహరించారు.




## బాలకార్మిక వ్యవస్థను అంతం చేద్దాం !
## బాలల ఉజ్వల భవిష్యత్తును కాపాడుదాం – గుంటూరు




గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలో, పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామంలో మరియు గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండా వెంకటప్పయ్య కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం! బాలల ఉజ్వల

భవిష్యత్తును కాపాడుదాం! ఆటో ద్వారా మైక్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడియస్ తాడికొండ ప్రాజెక్ట్ అనంతవరం సెక్టార్ సూపర్‌వైజర్ వై. శ్రీలత మాట్లాడుతూ బాలలందరూ బడికి వెళ్ళే విధంగా చెయ్యాలని ఎవరైనా బాలలు బడికి దూరంగా వుంటే వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడి




పాఠశాలకు వెళ్ళే విధంగా చెయ్యాలని 18 సంవత్సరాలలోపు బాలలను పనిలో పెట్టడం నేరమని, బాలలచే పని చేయించిన యజమానికి లేబర్ డిపార్ట్‌మెంట్ వారు 20 వేల రూపాయల జరిమానా విధిస్తారని యజమాని పరిహారం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఎవరైనా బాల కార్మికులు కన్పిస్తే చైల్డ్ లైన్ నెంబర్ 1098కి గాని లేదా 100కి గాని లేదా లేబర్ ఆఫీసర్‌కి గాని ఫోన్ చేసి సమాచారం తెలపాలని తెలిపారు.




అలాగే కార్యక్రమంలో నాగేశ్వరరావు మాస్టర్ మాట్లాడుతూ దేశంలో 45శాతం 18 సంవత్సరాల వయస్సు బాలలు వుంటే అందులో 23 శాతం బాల కార్మికులు వున్నారని ఐక్యరాజ్య సమితి అధ్యయనంలో తేలిందని తెలిపారు. బాలలు చిన్న వయస్సులో పని చెయ్యడం వలన అనారోగ్య సమస్యలకు గురౌతారని అలాగే శారీరక, మానసిక వేధింపులకు గురౌతారని, అలాగే మానవ అక్రమ రవాణాకు కూడా గురయ్యే అవకాశం కలదని గుణాంకాలు తెలియజేస్తున్నాయని కాబట్టి బాలలను చదివిద్దాం వారికి మంచి భవిష్యత్తును అందిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలలందరినీ బడికి వెళ్ళేలా చెయ్యాలని 18 సంత్సరాలలోపు బాలలు పనిలో వుంటే వారి తల్లి తండ్రులలో మాట్లాడి ఆ బాలలను బడికి వెళ్ళేలా చెయ్యాలని బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా బాలల రక్షణ కమిటీ సభ్యులు మరియు బాలల పంచాయితీ సభ్యులు పని చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు 21వ డివిజన్ కార్పొరేటర్ గురవయ్య మాట్లాడుతూ చిన్న వయస్సులో పని చెయ్యడం వలన బాలలు మానసిక, శారీరక, లైంగిక వేధింపులకు గురయ్యే అవకాశం కలదని మరియు మానవ అక్రమ రవాణాకు కూడా గురయ్యే అవకాశం కలదని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ పెద్దలు, గ్రామ అంగన్‌వాడీ వర్కర్స్, బాలల పంచాయితీ సభ్యులు మరియు క్రాఫ్ సిబ్బంది అరుణ ప్రశాంతి, కె. ప్రియాంక పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేఖ మాసం - ఏలూరు



ఏలూరు జిల్లా పెదవేగి మండలం, భోగాపురం గ్రామంలోని సచివాలయం దగ్గర చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ వారు ముద్రించిన "బాల కార్మిక వ్యతిరేఖ మాసం అనే గోడపత్రికను భోగాపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి కె. ధర్మావతి ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుచు మన గ్రామంలో 14 సం॥లలోపు బాలలను పనిలో పెట్టుకుని పని చేయించుట చట్టరీత్యానేరం అని ప్రజలందరు తెలుసుకుని వారి పిల్లలను పనికి పంపించకుండా బడికి పంపించాలనే ధృడసంకల్పంతో ఉండి బాలబాలికలను చదివించాలని వివరించారు. 14 సం॥లోపు బాలలు చిన్న వయస్సులో పని చేయడం వల్ల బాలల్లో శారీరక ఎదుగుదల లేక శారీరక ధృడత్వాన్ని కోల్పోతారు. అనారోగ్య సమస్యలకు గురి అవుతారని గ్రహించి బాలల తల్లిదండ్రులు బాలల చదువుపై ఆశక్తిని పెంచి ప్రతిరోజు బడికి పంపించేందుకు బాధ్యత తీసుకోవాలని బాలలందరు చదవాలని బాలలకు సూచించారు.

గ్రామ మహిళా పోలీసు బి. కనకదుర్గ మాట్లాడుచూ గ్రామంలోని బాల బాలికలు 14 సం॥ల నుంచి 18 సం॥లలోపు బాలబాలికలను పనిచేయించడం నేరం అని ప్రమాదకరమైన పనులలో పెట్టుమని పని చేయించినా చట్ట రీత్యానేరం అని తెలుసుకోవాలని బాల బాలికలకు వారి తల్లితండ్రులకు అవగాహన పెంచుట జరిగింది. కౌమార దశలో ఉన్న బాల బాలికలను ఇంటిలో పనికి గాని లేదా ఫ్యాక్టరీలలో పనికి పంపించి పని చేయించినట్లయితే వారి సమాచారం ఉచిత నెంబర్ 1098కు గాని లేదా లేబర్ ఆఫీసర్ వారికి గాని తెలియజేయాలని బాలలకు వివరించుట జరిగింది. గ్రామంలో ఎవరైనా బాలలు బడి మానేసి బడి బయట ఉన్నట్లు గుర్తిస్తే వారి సమాచారం గ్రామంలో ఉన్న బాలల సంబంధిత కమిటీ సభ్యులకు తెలియజేయాలని సూచించినారు. అమ్మపాలెం గ్రామంలోని ఎం.పి.యు.పి. స్కూల్ వద్ద గ్రామ కార్యదర్శి పి. విజయ రాజేష్ మహిళా పోలీసు ఎం. కావ్య అధ్యక్షతన బాలకార్మిక వ్యతిరేక మాసోత్సవం అనే గోడపత్రికను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుచు బడి బయట ఉన్న బాలలను గుర్తించి బడికి పంపించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ మహిళా పోలీసు వారికి, గ్రామ వాలంటీర్స్‌కి, అంగన్‌వాడీ టీచర్స్‌కి వివరించారు. ఎవరైనా బాల బాలికలు 14 సం॥లలోపు వారు యజమాని దగ్గర గేదేలు కాయటం, మేకలను మేపడం లేదా ఇంటిలో పనిచేయడం వంటి తల్లితండ్రులు చేయిస్తే వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకునేలా బాధ్యతను తీసుకోవాలని వివరించారు. బాలలను చిన్న వయస్సులో పని చేయడం వల్ల బాలల్లో మానసిక, శారీరక ఇబ్బందులు ఎదురవుతాయని, పిల్లలను బడికి పంపించడం వల్ల బాగా చదువుకుని భవిష్యత్‌లో మంచి స్థాయిలో ఉంటారని వివరించారు. గ్రామంలో బాలబాలికలు చదువుకుని గ్రామాన్ని బాలల స్నేహగ్రామంగా తీర్చిదిద్దాలని వివరించుట జరిగింది.

మహిళా పోలీసు బి. కావ్య మాట్లాడుచు గ్రామంలో 14 సం॥లలోపు బాలబాలికలను గుర్తించి వారి సమాచారాన్ని గ్రామ వాలంటీర్స్‌కి అందించి, అందరూ బడికి వెళ్ళేలా చేయడం వల్ల బాలబాలికల తల్లితండ్రులలో మార్పు వస్తుందని ఆలోచనలో, అవగాహన పెంచుకుంటారని వివరించారు. చిన్న వయస్సులో బాలలను పనికి పంపించకూడదు అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని, అందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ఎం.పి.యు.పి. స్కూల్ టీచర్ టి. సుజాత మాట్లాడుచు బడి ఈడు కలిగిన బాలలందరిని బడికి వచ్చేలా చర్యలు తీసుకుని గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా తీర్చిదిద్దేందుకు బాధ్యత తీసుకుంటామని వివరించారు. బాలలందరు బడికి వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించి చదువుకోవాలని వివరించినారు. లంకపేట వార్డులోని సచివాలయం నందు బాలకార్మిక వ్యతిరేక మాసం పోస్టర్‌ను ఏరియా కార్పోరేటర్ మున్నుల జాన్ గురునాధ్ ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుచు మా ఏరియాలో 18 సం॥లలోపు బాలలందరు బడికి వెళ్ళి చదువుకుని మంచి స్థాయిలో ఉండాలని చిన్న వయస్సునుంచే తల్లితండ్రులు తమ పిల్లలను బడికి పంపించేలా బాధ్యత తీసుకోవాలని వివరించారు. బాలలు పనికి కాకుండా బడికి వెళ్ళేందుకు ఆసక్తి చూపించాలని బాలలకు అవగాహన కల్పించారు. ఐ.సి.యం. స్కూల్ హెచ్.యమ్ సిహెచ్. భారతి మాట్లాడుచు బడి బయట ఉన్న బాలలను గుర్తించి వారిని బడికి వచ్చేలా వారితో మాట్లాడి బాలలను బడిలో జాయిన్ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని అందరు చదవాలని వివరించారు.




చాటపర్రు గ్రామంలోని కమ్యూనిటీ సెంటర్ నందు బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక మాసం అనే గోడపత్రికను ఎం.పి.యు.డి. స్కూల్ హెచ్.ఎమ్. సిహెచ్. స్వర్ణలత ఆవిష్కరించినారు. ఆమె మాట్లాడుచు మాగ్రామంలో బాలకార్మికులను గుర్తించి వారిని బడికి తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తామని బాలలు బడిలో ఉంటేనే వారికి మంచి అలవాట్లు, జ్ఞానం కలుగుతుందని వివరించారు. ముఖ్యంగా తల్లితండ్రులు పిల్లల పట్ల బాధ్యత తీసుకుని బడికి పంపించాలని చదవడం వల్ల బాలలు అభివృద్ధికి మంచి మార్గం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తగా టి. పద్మ బాల పంచాయితీ బాలలు పాల్గొన్నారు. మోతేవారితోట ఏరియాలో బాలకార్మిక వ్యతిరేక మాసం అనే గోడపత్రికను సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కె. శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుచు ఏరియాలో 14 సం॥లలోపు బాలబాలికలను పనిలో పెట్టడం నేరం అని తెలుసుకోవాలి, బాలలు చిన్న వయస్సులో చదువుకోవడం వల్ల మంచి ఆలోచనలు పెరుగుతాయని, విజ్ఞానం పెరుగుతుందని బాలలందరు తెలుసుకోవాలని వివరించారు. బాలలకు చదువు పట్ల ఆశక్తిని పెంచే బాధ్యత తల్లితండ్రులు తీసుకోవాలని అలా ఉన్నపుడే కుటుంబం అభివృద్ధి చెందుతుందని వివరించారు. సచివాలయం మహిళా పోలీసు జి. ఫ్లోరా మాట్లాడుచు ఏరియాలో ఉన్న బాల బాలికాలందరు బడికి వెళ్ళి చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి రంగాలలో ఉన్నత స్థాయిలో ఉండాలని బాలలకు సూచించారు. బాలలు చిన్న వయస్సలో పనిచేయడం వల్ల బాలలు అనారోగ్యాలకు గురి అవుతారని వివరించారు. ఈ కార్యక్రమములో అంగన్‌వాడీ టీచర్ కె. విజయ వాలంటీర్స్ యన్. సాయి, యస్. విష్ణు ప్రియ పాల్గొన్నారు.

# బాలల సంబంధిత కమిటి సమావేశం - గుంటూరు




గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం, శేకూరు గ్రామంలో, తెనాలి మండలం హాఫ్ పేట గ్రామంలో, తుళ్ళూరు మండలం, అనంతవరం, నెక్కల్లు, వడ్డమాను, బోరుపాలెం గ్రామాలలో తాడికొండ మండలం, కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాలలో మరియు గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండా వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల సంబంధిత కమిటి సమావేశాలు నిర్వహించడం జరిగింది.



లచ్చన్న గుడిపూడి గ్రామంలో జరిగిన బాలల సంబంధిత కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడియస్ తాడికొండ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ సిహెచ్. కళావతి మాట్లాడుతూ క్రాఫ్ వారి ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలల కొకసారి ఈ బాలల సంబంధిత సమావేశం నిర్వహించు కుంటామని, ఇలా నిర్వహించు కోవడం గ్రామంలో ఎవరైనా బాలలు డ్రాపౌట్స్ ఉన్నారా అని తెలుసుకుని వుంటే వారి తల్లితండ్రులతో మాట్లాడి ఆ బాలలను మరలా బడికి వెళ్ళేలా చేయవచ్చని తెలియజేశారు. అలాగే బాల్య వివాహాల వలన ఎలాంటి నష్టాలు సంభవిస్తామో తెలియజేయడం జరిగింది.

నిడుముక్కల గ్రామంలో పాల్గొన్న మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రవీణ మాట్లాడుతూ, బాలలకు అనేక సమస్యలు వుంటాయని బాలల సమస్యల పరిష్కారం కొరకు ఈ సమావేశాలు నిర్వహించుకోవడం మంచిదని తెలిపారు. బాలలందరినీ బడిలో వుండేలా చూడాలని, బాలలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలని తెలిపారు.

అలాగే వడ్డమాను గ్రామంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఐసిడియస్ తాడికొండ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ వై. శ్రీలత మాట్లాడుతూ క్రాఫ్ వారు నిర్వహించే ఈ బాలల సంబంధిత సమావేశాల ద్వారా గతంలో మనం అనేక సమస్యలను




గుర్తించాలని అలాగే బాల కార్మిక వ్యవస్థ వలన మరియు బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గూర్చి సభ్యులకు గ్రామస్తులకు అనేక మందికి తెలియజేయడం జరిగిందని, కాబట్టి ఎవరైనా బాలలు 18 సంవత్సరాలలోపు బాలబాలికలు బడికి వెళ్ళకుండా వుంటే వారిని గుర్తించాలని అలాగే ఎవరైనా బాలలు పనిలో వుంటే వారి తల్లితండ్రులతో మాట్లాడి బడికి వెళ్ళేలా చెయ్యాలని బాలలు చిన్న వయస్సులో పని చేయటం వలన శారీరక మానసిక లైంగిక వేధిపులకు గురౌతారని కాబట్టి బాలలు ఎవరైనా పనిలో వుంటే చైల్డ్ లైన్ నెంబర్ 1098కి గాని, లేదా లేబర్ ఆఫీసర్‌కి గాని తెలియజేయాలని తెలిపారు.

అనంతరం గ్రామంలో పాల్గొన్న ఎ. వెంటేశ్వరరావు మాస్టర్ మాట్లాడుతూ బాలల సమస్యలను ఎలా పరిష్కరించాలి అని చర్చించుకుంటామని 18 సంవత్సరాలలోపు బాలలు అందరు కూడా బడికి వెళ్ళేలా చెయ్యాలని, అలాగే 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహం చేయకూడదని అలా చేయడం వలన దంపతులకు జన్మించే బిడ్డలు అనారోగ్యానికి గురౌతారని ఎవరైనా బాల్య వివాహం తలపెడితే 1098కి ఫోన్ చేసి తెలపాలని తెలియజేశారు. బోరుపాలెం గ్రామంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సిహెచ్. ప్రభాకర్ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ క్రాఫ్ మాట్లాడుతూ గ్రామంలో




ప్రతి మూడు నెలలకొకసారి ఈ బాలలు సంబంధిత సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అలాగే బాలలకు అనేక రకాలైన సమస్యలు వుంటాయని వాటిలో ప్రమాదకరమైనవి, వ్రేలాడే కరెంట్ వైర్లు, బోరుబావులు, గ్రామం చివరిలో పెరిగిన పిచ్చి చెట్లు వలన అనేక సమస్యలు వస్తాయని యిలాంటి కనిపించినపుడు వెంటనే గ్రామ సంబంధిత అధికారులకు తెలియజేయాలని అలాగే గ్రామంలో ఎవరైనా బడికి దూరంగా వున్న బాలలు వుంటే వారిని స్కూల్స్‌కి వెళ్ళేలా చేయాలని, 18 సం॥లు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయకూడదని అలా చేస్తే అది బాల్య వివాహంగా పరిగణించబడుతుందని తెలిపారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసిన వారు వెంటనే 1098కి గాని, లేదా బాల్య వివాహ నిషేద అధికారులకు గాని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్‌లు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు, బాలలు, పంచాయితీ మెంబర్స్ మరియు క్రాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.






ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం - 12 జూన్ 2023
"బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం!
తేది : 12-06-2023
గ్రామ బాలల సంబంధిత కమిటీ & బాలల పంచాయితీ
చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - CRAF
CRAF


"బాలల స్నేహ గ్రామం" నిర్మాణ దిశగా పయనిద్దాం!
ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం - 12 జూన్ 2023
"బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం!
తేది : 12-06-2023
గ్రామ బాలల సంబంధిత కమిటీ & బాలలపంచాయితీ
చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - CRAF
CRAF


బాల్య వివాహాలు నిలుపుదల చేద్దాం -
బాల్యమును కాపాడుదాం
వేదిక : ముస్తాబాద, కృష్ణాజిల్లా.
తేది : 9-5-2023
చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - CRAF
CRAF


Let's create a Child Friendly Village"
CRAF
AADHAR CAMPAIGN FOR
NEEDY CHILDREN




"బాలల స్నేహ గ్రామం" నిర్మాణ దిశగా పయనిద్దాం!
CRAF
బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం!
బాలల ఉజ్వల భవిష్యత్తును కాపాడుదాం!
వేదిక : లంకపేట, ఏలూరు జిల్లా
గ్రామ బాలల సంబంధిత కమిటీ & బాలల పంచాయితీ
చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - CRAF





















# BOOK POST

(Private Circulation Only)

**To.**

Published by :

**CHILD RIGHTS ADVOCACY FOUNDATION - CRAF**

# 43-79-21, SF4, Vasavi Nilayam, Mounika
Vidyalayam Road, Ajithsingh Nagar, VIJAYAWADA - 15.

If undelivered please return to above Address